60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 36
8-9-1989
నెల్లూరు
శుక్రవారం
10 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్ * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

# ఎన్టీఆర్ ప్రభుత్వం డిస్మిస్‌కు యత్నం?

తెలుగుదేశం ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలనే ప్రతిపాదనతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి ప్రయాణం కడుతున్నారు. కాంగ్రెస్‌లో తీవ్రవాదులుగా పరిగణింపబడే డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి,

ఉం సంఘటనలు రాష్ట్రంలో ప్రభుత్వ మన్నదే లేకుండా చేస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు భద్రతలేదని వీరు కేంద్ర నాయకులకు వివరించారు.

రాజకీయంగాకూడా ఎన్. టి. రామా

**మా హైదరాబాదు ప్రత్యేక విలేఖరి**

సమరసింహారెడ్డి, పి జనార్ధనరెడ్డి, మైసూరారెడ్డి వంటివారు ఈ ప్రతిపాదనను లేవనెత్తారు.

రోజురోజుకూ క్షీణించిపోతున్న నక్సలైట్ల సమస్య, పోలీసులు మంత్రిపైనే తుపాకి ఎక్కుపెట్టడంవంటి కాంతిభద్రత

రావును ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టి ఎన్నికలు జరిపితే తెలుగుదేశం విజయంకోసం ఆయన ఎన్ని అక్రమాలు కైనా పాల్పడతారని; అధికార, పోలీసు యంత్రాంగాలను విచ్చలవిడిగా వాడుతారని; కాంగ్రెస్‌కు ఇది తీవ్ర అవరోధం కాగలదని వీరి వాదన.

ఈ ప్రతిపాదనపట్ల ఢిల్లీలో ఒకవర్గం నాయకత్వం సుముఖంగా వున్నట్లు వార్తలందుతున్నాయి.

క్షీణించుతున్న నక్సలైట్ల ఆగడాలు కాంగ్రెస్‌వాదులకు పెద్దఅవకాశంగా పరిణమిస్తున్నాయి. నక్సలైట్లను నివారించడం రాష్ట్రప్రభుత్వం చేతకానిపని అని రుజువైపోయింది. వారు కిడ్నాప్‌లుచేసినా, దోపిడీలకు దిగినా, హత్యలు చేసినా మౌనంగా చూస్తూ ఊరుకోవడంతప్ప ఏమీ చేయలేకపోతున్నారు.

ఇంకొకప్రక్క ఎన్ టి రామారావు అసందర్భ ప్రేలాపనలూ అదుపుతప్పిపోతున్నాయి. ప్రధాన మంత్రి రాజీవ్

## • రాష్ట్రకాంగ్రెస్ నాయకుల పట్టుదల!
## • రాజీవ్‌గాంధీకూడా సుముఖమట!
## • నక్సలైట్ల సమస్యే తెలుగుదేశం కొంప కూలుస్తుందా?

గాంధీని ఆయన నేరుగా, వ్యక్తిగతంగా నీచమైన పరిభాషలో విమర్శిస్తున్నారు. దేశ ప్రధానిని పట్టుకొని దేశద్రోహి అన్నారు; సైనికులకు తుప్పుపట్టిన తుపాకులిచ్చారని విమర్శించారు; ఏ టన్నింటినీ మించినది- సైన్యంలో తిరుగుబాటు రానంతట అదే వస్తుందని వ్యాఖ్యానించడం. మ్యూటినీ అనేపదానికి ఆయన అర్థంతెలిసి వాడాడో లేక తెలియని తనంతో వాడాడో కాని ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వము, రాజీవ్‌గాంధీ చాలా తీవ్రంగా పరిగణించారు. ప్రధాని విదేశీ పర్యటనకు వెళ్ళబోయేముందుకూడా, ఈ విషయంపై

దర్యాప్తు చేయమని హోంమంత్రి బూటాసింగ్‌ను ఆదేశించారు. తనను దేశద్రోహి అని విమర్శించినప్పటినుంచి రాజీవ్‌గాంధీ ఎన్ టి ఆర్ అంటే మండిపడుతున్నారట.

ఈ అవకాశాలన్నింటినీ ఉపయోగించుకుని ఎన్ టి ఆర్ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల భావన. ఈ ప్రతిపాదనను రాజీవ్‌గాంధీ కూడా ఓకె చేశారని చెప్తున్నారు. ఆయన సమ్మతి లభించిందని తెలియడంతో కేంద్ర హోం శాఖ తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యాలపై ఒక ప్రత్యేక ఫైలును తెరిచి

-కొరవ 6వ పేజీలో

# చెన్నారెడ్డిని తీసివేస్తారా? తోక కత్తిరిస్తారా?

పి సి సి నాయకత్వం విషయంలో అధిష్టానవర్గం ఇంకా ఒక నిర్ణయానికి వచ్చినట్లు కన్పడడంలేదు. చెన్నారెడ్డిని మార్చి, కొత్తవారినిపెట్టే ఆలోచన అట్లనేవుంది రాష్ట్ర కాంగ్రెసీయులలోకూడా చెన్నారెడ్డిని కొనసాగించాలనే వారికంటే, తీసివేయాలనే వారి సంఖ్యే ఎక్కువగావుంది.

చెన్నారెడ్డి వ్యక్తిగత ఇంటిమేటు రాజకీయ ఆశక్తులను ప్రధానికి వివరించడంలో అసమ్మతివాదులు కృతకృత్యులైనారు. ఢిల్లీ పెద్దలనుంచి మా ద్పుకు సానుకూలంవైఖరి కన్పడినందువల్లనే చెంగా

ప్లేదర్ పార్టీ సమావేశంలో పిసిసి అధ్యక్షుడిపై అంత పచ్చిగా, నేరుగా విమర్శలదాడి జరిగిందని పరిశీలకుల ఊహ.

**మా రాజకీయ పరిశీలకుడు**


పి. జనార్ధనరెడ్డి వంటివారు చెన్నారెడ్డిని కించపరచి మాట్లాడడంలో ముందునిగుల్తున్నారు. పి సి సి అధ్యక్షుడు తమ నేమీ చేయలేడనే ధైర్యమే వారినందుకు పురికొల్పుతున్నది. అధిష్టానవర్గం ఈ తిరుగుబాటుధోరణులను మౌనంగా పరికించి చూడడంతప్ప, నివారించడంలేదు. చెన్నారెడ్డి ప్రవర్తన, పనితీరులపట్ల తమ అసంతృప్తిని వారావిధంగా వ్యక్తంచేస్తున్నారు. పి సి సి అధ్యక్షతలో ఇప్పుడు మార్పులతలపెడితే ఎన్నికలలో పార్టీ నవ్వులపాలౌతుందన్న భయం వారి కాళ్లకు బంధాలు వేస్తున్నది. అయితే చెన్నారెడ్డిని పి సి సి అధ్యక్షుడిగాపెట్టి ఎన్నికలలో పోటీచేయడం పార్టీశ్రేయస్సుకు మంచిది కాదన్న ఆలోచనా ఇంకొకప్రక్క వారిని పీడిస్తున్నది. ఒకవేళ మార్పు చేస్తే మరెవ్వరికి ఆ బాధ్యత అప్పచెప్పాలన్నది ఇంకా పెద్దప్రశ్న. ఎవ్వరినిపిల్చి గద్దె ఎక్కించినా మళ్ళీ అసంతృప్తులు, అలకలు మొదలౌతాయి.

అందువల్ల చెన్నారెడ్డినే పదవిలో కొనసాగించి, ఆయనకు అధికారాలేమీలేకుండా చేయాలన్న ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నారు. పి సి సి లో మార్పుకంటే, పిసిసి అధ్యక్షుడి తోక కత్తిరింపు మంచి ఫలితాలు నివ్వగలదని వీరి ఆలోచన. టిక్కెట్ల పంపకం బాధ్యతను పిసిసి నుంచి తప్పించి, ఢిల్లీ చేతిలో పెట్టుకుంటే సరిపోతుందన్నది ఒక అభిప్రాయం. అభ్యర్ధుల పంపకం, ప్రచార బాధ్యతలను సైతం ఢిల్లీనుంచే జరిపించాలని ఆలోచన.

లేదా పి సి సి స్థాయిలో ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించి పి సి సి కార్యక్రమాలన్నింటినీ ఆసంఘంద్వారా జరిపించాలనే ప్రతిపాదన సైతం విన్పడుతున్నది.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ విదేశీపర్యటన నుంచి రాగానే ఏదో ఒక నిర్ణయం జరిగిపోతుందని భావిస్తున్నారు. *

**Bon Voyage**



Our Friend
**Mr. G. Mahesh Reddy** M. Tech
Leaving for Higher Studies
in America.
We wish him all the best
Jeelani Subba Rau Sukumar Saleem
Prasad Anup Prem Kishore

## ఆహ్వానము

### నెల్లూరుజిల్లా తృతీయ యాదవ మహాసభ

నెల్లూరు టౌనుహాలులో 11-9-89 తేది సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమగును.

-: కార్యక్రమము :-

ఉదయం 10 నుండి 1 గంట వరకు ప్రతినిధుల సమావేశం;
మధ్యాహ్నం 2-30 గంటలకు ఊరేగింపు.

సాయంత్రం 4 గంటలకు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు
తదుపరి సాయంత్రం 5 గంటలకు రోడ్ల భవనాల శాఖామాత్యులు

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారు
శ్రీ మంకు వెంకటేశ్వర్లుగారిని
తల్పగిరి శ్రీ రంగనాథస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛేర్మెన్‌గా నియమితులైన శుభసందర్భంలో
సన్మానించెదరు.

నెల్లూరుజిల్లా యాదవ సోదరులు విరివిగా పాల్గొని పై సభను జయప్రదం చేయ ప్రార్థన

ఇట్లు
ఆహ్వాన సంఘం

## నెల్లూరు ముచ్చట్లు
### విహార్మకుడు

### రామనారాయణ రెడ్డి

రోడ్లు భవనాల మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి 11 తేది నెల్లూరు వస్తారట; కార్యక్రమ వివరాలు అధికారికంగా అందలేదు

### జనార్దనరెడ్డి

మాజీ పిసిసి అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి 8 తేది నెల్లూరు వచ్చారు. 7 తేది వరకు ఇక్కడే వుంటారు. పెళ్ళిళ్ళు, ప్రెస్ కాన్ఫరెన్సులే కార్యక్రమాలు.

### కోటి సంతకాలలో తగ్గిన నెల్లూరువాటా

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు ప్రభుత్వాన్ని తొలగించివేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తలపెట్టిన కోటిసంతకాల ఉద్యమంలో నెల్లూరు డి. సి. సి. రెండున్నర లక్షం సంతకాలు మాత్రమే సేకరించినట్లుంది. పి సి సి. డి సి సి కి ఇచ్చిన కోటా నాలుగు లక్షలట, ఈ ఉద్యమంపట్ల శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వర్గం నిరాసక్తత ప్రదర్శించడమే ఈ కొరతకు కారణమనుకుంటాము. పాపం సుబ్బారెడ్డిగారు ఒక్కరే ఎన్నికాగితాలమీద సంతకాలు పెట్టించగలరు చెప్పండి!

### పిపి నియామకం

ఎట్టకేలకు, చిట్టచివరకు నెల్లూరు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మాజీ పిపి శ్రీ కె. వి. రమణయ్యను నియమించారు. తెలుగుదేశం పార్టీలోని రెండు వర్గాలూ ప్రతిష్ఠాసమస్యగా తీసుకుని అరువెలంపాటు పోరాడిన నియామకం ఇది. చివరకు మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారే సఫలకాలేకపోయినట్లున్నారు.

అడిషనల్ జిల్లా జడ్జి కోర్టుకు కూడా మాజీ ఏపిపి శ్రీ బలరామయ్యగారినే నియమించారు. సబ్‌కోర్టుకు తెలుగుదేశం న్యాయకమిటీ సభ్యుడు శ్రీ సైదాను నియమించారు. ఈనియామకంలో మాత్రం రామనారాయణరెడ్డిమాటచెల్లుబాటైనట్లుంది.

### వెంకటగిరి జాతర

వెంకటగిరి పోలేరమ్మ జాతర 18 నుండి 29 తేది వరకు జరుగుతుంది.

సరామామూలుగా జాతరలో జంతుబలులు చేయరాదని దేవస్థాన అధికారులు నిషేధ ప్రకటన చేశారు.

### అమెరికాకు వెళ్తున్న నెల్లూరు విద్యార్థి

స్వర్గీయ కె వి ఆర్ మనుమడు, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గూడూరు భాస్కరరామరెడ్డి కుమారుడు గూడూరు మహేష్‌రెడ్డి ఉన్నత విద్యాభ్యాసం కోసం 11 తేది అమెరికా వెళ్తున్నారు. మహేష్ ఎం టెక్ పట్టభద్రుడు; అమెరికాలో ఎం బి ఎ చదువుతాడట.

ఆ విద్యార్థికి మా శుభాకాంక్షలు

### కాళిదాసు జయంతి

సాహిత్య సదస్సు ఆధ్వర్యంలో 5 తేది సాయంత్రం స్వర్గీయ గుర్రం వెంకట సుబ్రహ్మణ్యం స్మృత్యంకంగా కాళిదాసు జయంతి సభ జరిగింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం, గుర్రం సుబ్రహ్మణ్యంగారి జయంతి ఒకేరోజు కలిసి రావడం సంతోషదాయకమన్నారాయన అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య వంటి మహనీయుల సంగీతం గురించికాక, సాహిత్యంపైన విస్తృత పరిశోధనలు జరపాలని ఆయన కోరారు.

టిటిడి విద్వాంసుడు శ్రీ ముదివర్తి కొండమాచార్యులు, గుర్రం సుబ్రహ్మణ్యం గారి కాళిదాస ఋతుసంహార కావ్యానువాదాన్నిగూర్చి ఉపన్యసించి, సన్మానం స్వీకరించారు. అనువాదంలో ఒక్క వ్యర్థపదం కన్పించదని ప్రశంసించారు శ్రీ కొండమాచార్యులు. శ్రీ యద్లపల్లి గోవిందశెట్టిగారు ఆయనకు ప్రత్యేకంగా ఒక శాలువాకప్పి గౌరవించారు. ఈ సభలోనే శ్రీ పిటపాటి విశ్వేశ్వరశాస్త్రి గారినీ సత్కరించారు. గుర్రం వెంకట సుబ్రహ్మణ్యంగారి కుమార్తె ప్రార్థనాగీతమాలాపించారు; ఆయన కుమారుడు శ్రీ విద్యాపతి స్వాగతంచెప్పారు. శ్రీ గోసుకొండ వెంకటసుబ్బయ్య వందనాలర్పించారు.


**Available in all Colours**




మరే యితర రిఫ్రిజిరేటర్‌తోనూ పోల్చలేని లాభాలు.

REDDY & REDDY
ట్రంక్ రోడ్డు – నెల్లూరు
ఫోన్ : 3666




నీలగిరి సంఘంలో మండలాధ్యక్షుడు రమణయ్య దురాక్రమించిన స్థలం, కొత్తగా నిర్మించిన ప్రహరీగోడ

# పదిలక్షలు చేసే స్థలం దురాక్రమించినమార్క్సిస్టునాయకుడు!

నెల్లూరు, మూలపేటలోని మునిసిపల్ వాటర్‌ట్యాంకు ప్రక్కగా వుండిన 200 అంకణాల ప్రభుత్వ స్థలాన్ని మార్క్సిస్టు పార్టీ నాయకుడు, నెల్లూరు రూరల్ మండలాధ్యక్షుడు శ్రీ టి. రమణయ్య దౌర్జన్యంగా ఆక్రమించేశాడట. దర్గామిట్టవంటి విస్తరణ ప్రాంతాలలో కంటికి నదురుగా కన్పించిన స్థలాలలో గుడిశెలు వేయించడం, ఘటబలం ప్రదర్శించి వాటిని అమ్ముకోవడం; అది ప్రైవేటుస్థలమైతే అసలు యజమాని నుంచి అందినంత గుంజుకుని అవే గుడిసెలను మరొక నిర్భాగ్యుడి స్థలానికి తరలించడం సి పి ఎం, అగరదపా తెలుగుదేశం బిజెపి నాయకులకుకూడా అలవాటే! అయితే ఇటువంటి అక్రమణల వ్యాపారమంతా దర్గామిట్టకే పరిమితమై వుండేది. రమణయ్యగారు దాన్ని టౌనామధ్యకు దిగుమతి చేసినట్లున్నారు.

నీలగిరిసంఘంతో పబ్లిక్‌హెల్త్ కార్యాలయం అనుకొనివున్న స్థలమిది. పిడబ్ల్యుడి శాఖ అనుమతితో చాలాసంవత్సరాల నుంచి పబ్లిక్‌హెల్త్ వారు తమ పైపులు, ఇతర సామగ్రి ఇక్కడ పెట్టుకుని వుండేవారట. వారం రోజుల క్రితం రమణయ్యగారు హఠాత్తుగా ఇక్కడికి వచ్చి ఆ పైపులు, గేపులు అక్కడినుంచి తొలగించి, ప్రహరీగోడకట్టడం మొదలుపెట్టాడట. ఇదితెలిసి, పి డబ్ల్యు డి వర్క్ఇన్స్‌పెక్టర్ ఒకడు అభ్యంతరపెట్టబోతే అతన్ని కొట్టబోయారట. తర్వాత పి డబ్ల్యు డి అధికారులు రంగంలోకి దిగారు. ఈ స్థలానికి సమీపంలోనే తన భార్యపేరుతో నడిచే ప్రైవేట్ స్కూలుకు ప్లే గ్రౌండ్ కోసం దీనిని కలెక్టర్‌గారు తమకు కేటాయించినట్లు చెప్పాడట. ప్రాతపూర్వకమైన ఉత్తర్వు చూపమని అడిగితే మాత్రం, మౌనం వహించాడట. వెంటనే పి డబ్ల్యు డి అధికారులు పోలీసు కేసు పెట్టారు. పోలీసులక్కడికి

-కొరవ 6 వ పేజీలో

### వినాయకచవితి పూజలు వైభవంగా జరిగాయి

ఈసారి వినాయకచవితి ఉత్సవాలు నెల్లూరులో బ్రహ్మాండంగా జరిగాయి. ప్రతి వీధి మొగదాలలో ఒక విగ్రహం ప్రతిష్ఠించారు. టౌను మొత్తంమీద కనీసం వంద విగ్రహాలుంటాయని అంచనా. ఇందులో 8 అడుగులనుంచి 30 అడుగులవరకు రకరకాలున్నాయి. ట్రంకురోడ్డు, నెల్లూరు ఫార్మసీ దగ్గర బిజెపి వారు కళాత్మకంగా తయారుచేసిన శివపార్వతుల విగ్రహం పెట్టారు; మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి పీఠతో కలిసివచ్చున్నారు. శ్రీ ఆనం వివేకానందరెడ్డి హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా ఇంపోర్టు చేయించిన వినాయకుణ్ని కాపువీధిలో నెలకొల్పారు

ప్రతి విగ్రహం దగ్గర ఉట్టి మహోత్సవం, పాటకచేరీలు, విద్యుద్దీప అలంకరణలు, డాన్సులు, హరికథలు... వగైరా వగైరాలతో 8 రోజులపాటు టౌను దద్దరిల్లిపోయింది. 8 వ రోజు నిమజ్జనోత్సవం వైభవం చెప్పనలవికాదు. ట్రాక్టర్లను పూల

-కొరవ 6వ పేజీలో


For Attractive, Variety, Fashion
Durable Shoes - Step in

**Choice**
Shoe Corner

( Air Conditioned )
C S C Complex, Near V R C Centre
NELLORE-3 Phone : 7952



**ONIDA - JVC**

**V. C. Rs; Colour T. Vs**

**Tape Recorders**

**Video Cassette Tapes**

Sales and Service — Phone: 5994

**SRIDEVI AGENCIES**

Near Corporation Bank,
Trunk Road, Nellore 524 001.

Authorised Stockists for Godrej Refrigerators

# బాలకృష్ణకోసం సబ్సిడీ పెంపు-కృష్ణ అడిగితే నిరాకరింపు!

పాపులరైన హైదరాబాద్‌లో జరిగే షూటింగ్‌లలోనే పాల్గొంటానని బాలకృష్ణ ప్రకటించిన పక్షం రోజులకే రాష్ట్రంలో నిర్మించే చిత్రాలన్నిటికీ మూడులక్షల రూపాయల సబ్సిడీ ఇవ్వడానికి వీలుగా నిబంధనలను సవరించినట్లు ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డి. వి. ఎస్. రాజు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తున్న ఈ కొత్త పథకం ప్రకారం ఇంత వరకు పదిచిత్రాల దరఖాస్తులు అందాయట. ఐతే, కృష్ణ నటించే "రిక్షావాలా" చిత్రం ప్రారంభించిన నెలా పదిహేను రోజులకు దరఖాస్తు చేశారనే కారణంగా తిరస్కరించబడిందట!

అసలు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి 'ఇది' అని ఎవరికీ నిర్దిష్టంగా తెలియడంలేదు. మాటకొక పాలసీ, మాటిమాటికీ సబ్సిడీ విధానంలో మార్పు, ఇట్లా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పదేపదే మారుతుంటే నిర్మాతలు ఒక నిర్దిష్టమైన అవగాహనకు ఎట్లా రాగలరు? హైదరాబాద్‌లో ప్రయివేట్ భవనాలలో షూటింగులు జరపాలంటే రోజుకు పదివేలదాకా అడుగుతున్నారు! కథాపరంగా కొంత రాష్ట్రేతర ప్రాంతాలలో తీయవలసివుంటే, సబ్సిడీలో కొంత మినహాయింపు జరుగుతుంది. హాస్యాస్పదమైన కారణాలతో ఇట్లా నిర్మాతలను ఇబ్బంది పెట్టడం చాలాకాలంగా జరుగుతోంది. అందుకే ప్రభుత్వం ప్రకటించే రాయితీలవల్ల తాపోయూస్తో సంతృప్తి చెందినా వాటి అమలువల్ల తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు ఎందరో నిర్మాతలు.

ఆ యి నా. సంవత్సరానికొక కొత్త విధానాన్ని రూపొందించి, ముఖ్య పత్రికల నిండా ఫుల్ పేజీ ప్రకటనలను ప్రభుత్వం గుప్పిస్తూపోవడానికి అదంతా ఎవరబ్బసొమ్ము?

## మద్రాసు సినిమా వార్తలు

### వాణిశ్రీకి కన్నాంబ అవార్డు

గతంలో జమున, షావుకారు జానకి, జయసుధ, శారద అందుకున్న కన్నాంబ స్మారక అవార్డును ఈసారి వాణిశ్రీకి ప్రదానం చేస్తున్నట్లు హైదరాబాద్ నవభారత్ ఆర్ట్ థియేటర్స్‌వారు తెలిపారు. నటనలో కన్నాంబను గుర్తుకుతెచ్చే నటీమణులకు ఏటాయిచ్చే ఈ అవార్డు వాణిశ్రీ కొంతకాలం తెరమరుగవకుండా వుంటే, ఎన్నడో లభించివుండేది.

### పి. చంద్రశేఖరరెడ్డి డైరెక్షన్‌లో "ముట్టడి"

కృష్ణ హీరోగా పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో బి. పాపిరాజు సమర్పించే వనరత్నా మూవీ క్రియేషన్స్ "ముట్టడి" చిత్రం ఫామిలీ సెంటిమెంట్‌తో క్రైమ్ ఎలిమెంట్ కలిపిన కథ. అక్టోబర్‌లో షూటింగ్ ప్రారంభమవుతుంది. కథ రస వత్తరంగావుండేనే కృష్ణ ఈమధ్య చిత్రాలు ఒప్పుకుంటున్నారు. అందుచేత "ముట్టడి" లక్ష్యవితథ అయివుండాలి. గతంలో కృష్ణ, పి. చంద్రశేఖరరెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన కొన్నిచిత్రాలు శతదినోత్సవాలు చేసుకున్నాయి.

### అన్నపూర్ణా స్టూడియోస్ చిత్రానికి కోదండరామిరెడ్డి

సెప్టెంబర్ 20 న అక్కినేని నాగేశ్వరరావు జన్మదినాన అన్నపూర్ణా స్టూడియోస్ ఒకకొత్తచిత్రాన్ని ప్రారంభించబోతోంది. ఇందులో నాగార్జున, గౌతమి ప్రధాన పాత్రధారులు. దర్శకత్వం : ఎ. కోదండరామిరెడ్డి సమర్పణ : శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ.

### హైకోర్టుతీర్పు ఫలితాతో శ్రీనాథుడి చిత్రం?

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రంలో నటించడాన్ని సవాల్‌చేస్తూ దాఖలైన రిట్ ఆఫ్ కోవారంటు, రిట్ ఆఫ్ మాండమస్ పిటిషన్లను హైకోర్టు ఫుల్‌బెంచి కొట్టివేసిందన్నవార్త తెలియగానే చిత్రనిర్మాతల్లోని తెలుగుదేశం వర్గాల్లో హర్షాతిరేకం

—తరువాయి 9 వ పేజీలో

# సినిమా కార్మికులసమ్మెతో ఒకవిధంగా పరిశ్రమకు మేలే జరుగుతున్నది!

మద్రాసులో చలనచిత్ర నిర్మాతల మండలికి వివిధసంఘాలకు మధ్య సాను రస్యం సెప్టెంబరు 1 తర్వాతకూడా ఇంకా కుదరలేదు. వివిధమైన అంగీకారం కుదరక పోవడంతో రికార్డింగ్‌లనుండి షూటింగ్‌ల వరకు అంతా బంద్. కొన్నిలోట్ల దాగున్న పెద్దమర్దనకు దారితీసింది కూడా. చలనచిత్ర పరిశ్రమలో ఇంతటి స్తబ్దత ఎప్పుడూలేదు. గతంలో నిర్మాతలే తమ చిత్రాలు పూర్తిచేసుకునే హడావుడిలో రాత్రి పగలుగా పరుగులు తీసేవారు... ఈ మారు మాత్రం అందరూ ఐక్యంగా వుండిపోవడంతో ఇరు వైపులా పట్టుదల మరింత పెరిగింది. కొంతకాలంవరకు ఏ హైదరాబాదుకో, బెంగుళూరుకో వెళ్ళి షూటింగులు జరుపుకోవడమే మేలనే అభిప్రాయానికివచ్చారు కొందరు తెలుగుచిత్ర నిర్మాతలు. ఈ స్తబ్ధతమూలంగా చిత్రనిర్మాణాలసంఖ్య తగ్గవచ్చు. ఖాళీగావున్నందున కొందరు నిర్మాతలు కథాచర్చలపట్ల దృష్టినికేంద్రీకరించడానికివీలయింది. ఇందువల్ల తక్కువ కధాచిత్రాలు వెలువడడానికి ఆస్కారముంది. ఇటువంటి పెద్ద ఉద్రిక్తమైన పరిస్థితి వస్తేగాని చిత్రాల నాణ్యత మెరుగు పడదేమో!

### "స్వాతిచినుకులు" లో కొత్త పాట

"స్వాతిచినుకులు" చిత్రం విడుదలైన రెండవవారానికి హైదరాబాద్‌లో సురేష్‌పై ఒకకొత్త బ్రేక్‌డ్యాన్స్ సాంగ్ చిత్రీకరించబడింది. దీనిని ఆ చిత్రం ప్రదర్శింపబడుతున్న థియేటర్లలో జోడిస్తారట. దీనివల్ల ఆచిత్రాన్ని రెండోసారిచూస్తారని నిర్మాతల ఆశ. కేవలం బ్రేక్‌డ్యాన్స్‌వల్లే చిత్రానికి ఆదరణ పెరుగుతుందా?

### ఉషాకిరణ్ మూవీస్ "జడ్జిమెంట్"

వాస్తవగాథల ఆధారంగా చిత్రాలు రూపొందించడం చెరుకూరి రామోజీరావు

## ఖాళీ సమయాన్ని కథా చర్చలతో గడుపుతున్నారు!

సంస్థ ఉషాకిరణ్ మూవీస్ ప్రత్యేకత. వీరి 24 వ చిత్రం "పైలాపచ్చీసు" విడుదలకు సిద్ధమవుతోంది. 26వ చిత్రం 'జడ్జిమెంట్' సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వైజాగ్‌లో రెండు షెడ్యూల్స్‌తో పూర్తవుతుంది. మూడు జంటలకు సంబంధించిన కథ ఇది. జంటలుగా శివకృష్ణ, సుధాకర్, వినోద్ కుమార్, కల్పన, యమున, రాజ్యలక్ష్మి నటిస్తున్నారు. ఇంకా జాలయ్య, రాళ్ళపల్లి, అన్నపూర్ణకూడా నటిస్తున్నారు. రచన:పరుచూరి బ్రదర్స్. పాటలు:వేటూరి సంగీతం:రాజ్-కోటి. కెమెరా:డి. ప్రసాద్ బాబు కళ:భాస్కరరాజు. ఎడిటింగ్:గౌతంరాజు ఎగ్జిక్యూటివ్‌నిర్మాత:అట్లూరి రామారావు. దర్శకత్వం: ఎ. మోహనగాంధీ.




Priyadarshini Cement Ltd.
Rajbhavan Road, HYDERABAD-500 482

# జిల్లావార్తలు

(8 వ పేజీ తరువాయి)

[illegible] ... కోరుతున్నారు.

## గూడూరు కమీషనర్ పదవీ విరమణ

గూడూరు మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎస్. అశ్వత్థనారాయణ 31 తేదీ పదవీ విరమణ చేశారు. ఆయన ఈ మునిసిపాలిటీలో రెండు సంవత్సరాలు కమీషనర్‌గా పనిచేశారు. ఆఫీసు మేనేజర్ శ్రీ పి. వి. రాఘవరెడ్డి ఇప్పుడు ఇన్‌చార్జి కమీషనర్‌గా వ్యవహరిస్తున్నారు.

శ్రీ అశ్వత్థనారాయణకు 31 తేదీ పెద్ద సత్కారం జరిగింది. చేర్మన్ శ్రీమతి దేవూరు పద్మావతి అధ్యక్షత వహించారు. వైస్ చేర్మన్ శ్రీ ... మోహనరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ బల్లి దుర్గాప్రసాద్ ఆయనకు ... సత్కరించారు.

కౌన్సిలర్లు శ్రీ ఎల్లసిరి గోపాలరెడ్డి, ... [illegible]

## బంద్ లేని కలిచేడు

[illegible] కలిచేడులో 30 తేదీ ప్రతిపక్షాల బంద్ విఫలమైంది. సినిమాహాల్సు ... అన్ని ఆఫీసులు, అంగళ్ళు, స్కూళ్ళు యథాప్రకారంగా పని చేశాయి.

## కావలి ఆయుర్వేద వైద్యశిబిరం

కావలి రోటరీక్లబ్ 27 తేదీ [illegible] ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించింది. 200 మంది రోగులకు ఆయుర్వేద వైద్యవిధానంలో సలహాలు, మందులు ఇచ్చారు. [illegible]

[illegible]

## చింతలపాలెం తుమ్మచెట్టు కొట్లాటలు సృష్టించింది

[illegible] మండలం చింతలపాలెం గ్రామంలోని ఒక తుమ్మచెట్టుపై ఏర్పడిన వివాదం గ్రామంలో పెద్ద ... [illegible]

తీసింది. ఈ కొట్లాటలో [illegible] అనే ఆదర్శరైతు గాయపడ్డారు. [illegible] గ్రామానికి వెళ్ళి విచారణ జరిపినారు. అయినా [illegible] గ్రామంలోని రైతులు రెండు వర్గాలుగా చీలిపోయారు.

ఈ గొడవలు [illegible] అధికారులు వెళ్ళి పరిస్థితి చక్కదిద్దాలని ఒక గ్రామస్తుడు కోరుతున్నారు.

## ఆత్మకూరు స్టేట్ బ్యాంక్ రైతు సదస్సు

ఆత్మకూరు స్టేట్ బ్యాంక్ వ్యవసాయాభివృద్ధి శాఖ 3 తేది ఒక సదస్సు నిర్వహించింది. నెల్లూరు స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి మేనేజర్ శ్రీ వి. దామోదరం అధ్యక్షించారు. [illegible]

[illegible]

## గురుపూజలు

[illegible]

[illegible]

## నర్మాక్ పేపర్ మిల్స్‌లో లయన్స్ వైద్యశిబిరం

[illegible] మండలం పల్లిపాడు గ్రామంలోని నర్మాక్ పేపర్‌మిల్స్‌లో నెల్లూరు లయన్స్‌క్లబ్ 27 తేది ఒకరోజు వైద్యశిబిరం నిర్వహించింది. 350 మంది రోగులను పరీక్షించి మందులిచ్చారు. [illegible]

## నాయుడుపేట టీచర్లు

[illegible]

## గూడూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

గూడూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం 31 తేది జరిగింది. చేర్మన్ శ్రీమతి దేవూరు పద్మావతి అధ్యక్షత వహించారు.

[illegible]

[illegible] ఎమ్మెల్యే శ్రీ బల్లి దుర్గాప్రసాద్ ... ★

## జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 75-00 |
| ఆరు నెలలకు | రూ. 40-00 |
| విడిప్రతి రూ. 1-50 | |

# జనవాణి

(3వ పేజీ తరువాయి)

[illegible]

రావలి —— [illegible]

## టీచర్లకు జీతాలిప్పుడు- సైనికులపట్ల సానుభూతా?

[illegible]

నెల్లూరు —ఆర్. పి. రావు

## ప్రధానమంత్రిని విమర్శించలేదు

[illegible]

[illegible]

నెల్లూరు —ఎం వి.ఎస్. ప్రసాద్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్.

## 50 ఏళ్ళ క్రితం

(8వ పేజీ తరువాయి)

[illegible]

—చిత్రగుప్తుడు.

## రాపూరు బిల్లు గుమాస్తా

"రావటమేస్తే ... రాదా"

అంటే దీని అర్థమేమంది!

—కాటితుడు.


మిత్రుడు, శ్రేయోభిలాషి

యస్. సత్యనారాయణ, బి.కాం., బి.ఎల్.

గూడూరులో నోటరీగా

నియమింపబడిన సందర్భమున

శుభాకాంక్షలు

గువ్వల సుధాకర రెడ్డి, బి.కామ్.బి.ఎల్.

నెల్లూరు.

చందమామ ఎంటర్ ప్రైజెస్

షాప్ నం. 2

గువ్వల వెంకటసుబ్బారెడ్డి కాంప్లెక్స్

స్వాగత్ లాడ్జి-మద్రాస్ బస్టాండ్ దగ్గర-నెల్లూరు


అన్నిరంగులవి, రకరకాల ఆకర్షణీయమైన చేపలు, అక్వేరియమ్‌లు ఎయిరేటర్లు, ఫిష్‌ఫీడ్, ఫిష్ మెడిసిన్ లకు విచ్చేయండి.

All kinds of Colour Fish.

Fish Food, Fish Medicine

Fish Tubs, Aquarium Toys

and other Fancy items are avaiable here





Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001